GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 334 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 13.06.2025 | పేజీలు : 3

## ఫ్లైట్ అంతా ఏదో తేడాగా

### కాసేపటికే ప్రమాదం.. షాకింగ్ వీడియో




**టి మీడియా, జూన్ 12, ఢిల్లీ బ్యూరో:** ప్రమాదానికి గురైన విమానం ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ వచ్చింది. అక్కడి నుంచి లండన్ వెళ్లాల్సి ఉంది. అయితే ఢిల్లీ-అహ్మదాబాద్ మధ్యలోనే విమానంలో సాంకేతిక సమస్యపై ఓ ప్రయాణికుడు వీడియో చేశాడు. ఏసీలు పనిచేయడం లేదని, సీట్‌కి ఉండే స్క్రీన్లు కూడా ఆన్ అవ్వడంలేదని, అసలు ఫ్లైట్ అంతా ఏదో తేడాగా ఉందన్నట్లు అతడు అనుమానం వ్యక్తం చేసిన ఆ వీడియో ఇప్పుడు బయటపడింది. సోషల్ మీడియాలో అది కాస్తా తెగ వైరల్ అవుతోంది. అటు ఆ వ్యక్తి చేసిన ట్వీట్‌కు జాతీయ మీడియా రిపోర్టర్ కూడా స్పందించారు.









# కుప్పకూలిన బోయింగ్ డ్రీమ్‌లైనర్

# మాటలకందని 'ఘోర విషాదం'



- 241 మంది ఆహుతి,
- ఒక్క వ్యక్తి మృత్యుంజయుడు
- మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం
- 5 మంది మెడికోలు మృతి..?
- మాటలకందని ఘోర విషాదం'
- విమాన ప్రమాదంపై ముర్ము, మోదీ, రాహుల్

**టి మీడియా, జూన్ 12, అహ్మదాబాద్ బ్యూరో :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో సుమారు 242 మంది ప్రయాణికులు ఉండగా, అందులోనే గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడాఉన్నరు.ఎయిరిండియా విమానం డాక్టర్ హాస్టల్ భవనంపై కూలినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన రెండుమూడు నిమిషాల్లోనే ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు చెప్పారు. ప్రమాదానికి గురైన విమానంలో భారతీయులు 169 మంది, బ్రిటన్ పౌరులు 53 మంది, ఒకరు కెనడా, పోర్చుగీస్ వాసులు ఏడుగురు ఉన్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ఇద్దరు పైలట్లు 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నట్లు తెలిపింది. రెండు భారీ భవనాల్లో మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. విమానం కూలడంతో భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘటనలో 5 మంది మెడికోలు చనిపోయినట్టు సమాచారం.. దీనికి సంబంధించి కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్‌పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారులు చెప్పిన వి వ ంా ల ప్రకారం, అహ్మదాబాద్ నుంచి మధ్యాహ్నం 1.39 గంటలకు రన్‌వే 23 నుంచి బయలు దేరింది. కొద్ది సేపటి తర్వాత విమానం ఏటీసీకి అందుబాటులోకి రాలేదు. విమానం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఎయిర్‌పోర్టు సమీపంలోనే విమానం కూలిపోయినట్లు అధికారులు గుర్తించారు.

### సీఎంతో మాట్లాడిన అమిత్‌షా

ఈ ప్రమాదంపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. ఘటన తర్వాత అహ్మదాబాద్ చుట్టుపక్కల ఉన్న అన్ని ఆసుపత్రులను అప్రమత్తం చేశారు.

### ప్రమాదంపై వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నా: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి షాక్ గురైనట్లు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రమాదంపై తాము అత్యంత అప్రమత్తంగా ఉన్నామన్నారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. అన్ని విమానయాన, అత్యవసర ప్రతిస్పందన సంస్థలను సమన్వయంతో సహా

**పటేల్ విమానాశ్రయం మూసివేత :** విమానం ప్రమాదంపై సర్దార్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ వర్గాలు స్పందించాయి. అహ్మదాబాద్ నుంచి లండన్, గాట్విక్‌కు బయలుదేరిన AI 171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం సమీపంలో ప్రమాద గురైనట్లు వెల్లడించింది. ప్రమాదం నేపథ్యంలో పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేసినట్లు చెప్పింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అన్ని విమాన కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించింది.

## విమాన ప్రమాదంలో మృత్యుంజయుడు..!


### 11ఏ సీట్ ప్రయాణికుడు రమేష్ ఒక్కడే బతికాడు.




**టి మీడియా, జూన్ 12, అహ్మదాబాద్ బ్యూరో** అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న అందరూ మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. కానీ, ఒక్క వ్యక్తి మాత్రం ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటినట్లు సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. విమానంలోని 11ఏ సీటులో కూర్చున్న ప్రయాణికుడు 38 ఏళ్ల విశ్వస్ కుమార్ రమేష్ ప్రమాదం జరిగిన తర్వాత సురక్షితంగా ప్రాణాలతో బయటపడి.. శిథిలాల నుంచి బయటికి నడుచుకుంటూ వస్తున్న వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. రమేష్ బ్రిటీష్ పౌరుడు.ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న వారి బంధువులు అహ్మదాబాద్‌లోని అసర్వ సివిల్ హాస్పిటల్‌లో తమ వారి కోసం తీవ్రంగా వెతుకుతుండగా, జనరల్ వార్డులోని మంచంపై రమేష్ పడి ఉన్నాడు. అతను ఘోరమైన ప్రమాదం నుండి బయటపడ్డానని చెప్పాడు. "టేకాఫ్ అయిన ముప్పై సెకన్ల తర్వాత, పెద్ద శబ్దం వచ్చింది. తరువాత విమానం కూలిపోయింది. ఇదంతా చాలా త్వరగా జరిగింది," అని ఛాతీ, కళ్ళు, పాదాలపై గాయాలు అయ్యాయి. అంత పెద్ద ప్రమాదం జరిగితే రమేష్ ఒక్కడే ఎలా బయటపడ్డాడనే విషయంపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది. దీనిపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

## తెలంగాణలో భారీగా.. ఐఏఎస్‌లను బదిలీ

**టీ మీడియా, జూన్ 12,-హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన వివరాలు చూసుకుంటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది ప్రభుత్వం, గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించగా, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేశ్ కుమార్‌ను నియమించింది. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్ బాధ్యతలను అప్పగించింది, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరికి బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం.తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండీగా జే శంకరయ్యను నియమించగా, రిజిస్ట్రేషన్స్ అండ్స్ స్టాంప్స్ స్పెషల్ సెక్రెటరీగా రాజీవ్ గాంధీ హనుమంతును బాధ్యతలు అప్పగించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నవీన్ నికోలస్, సమాచార శాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడును బదిలీ చేయగా, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని నియమించింది, మహిళా-శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సృజనకు అదనపు బాధ్యతలు అప్పగించగా, నిజామాబాద్ కలెక్టర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డిని నియమించింది, వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్ శివశంకర్‌కు బాధ్యతలు కట్టబెట్టింది.ఇక విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా శివశంకర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా వీపీ గౌతమ్‌కు అదనపు బాధ్యతలు కట్టబెట్టగా.. సిద్దిపేట కలెక్టర్‌గా కే హైమావతిని నియమించింది, సింగరేణి డైరెక్టర్‌గా పీ గౌతమ్‌ను బదిలీ చేసింది. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కే నిఖిల, పర్యటకశాఖ ఎండీగా వల్లూరి క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవోగా పీ ఉదయ్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించింది, టీజీపీఎస్సీ కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పీ ప్రావీణ్యను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డిని నియమించగా, మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరికి బాధ్యతలు అప్పగించింది, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్‌ను నియమించింది, పౌర సరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




## మాటలకందని ఘోర విషాదం'

### - విమాన ప్రమాదంపై ముర్ము, మోదీ, రాహుల్

**టి మీడియా, జూన్ 12, ఢిల్లీ బ్యూరో:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు.

### మాటలు రావట్లేదు: ముర్ము

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు.అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

### కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. క్షతగాత్రులకు అందుతున్న సేవల గురించి గుజరాత్ వైద్యశాఖ మంత్రిని అడిగి తెలుసుకున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలను కోరారు.విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. విమాన ప్రమాద గురించి తెలుసుకొని షాక్‌కు గురయ్యానని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.



### ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి

మరోవైపు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విమాన ప్రమాదంపై జర్మనీ విదేశాంగ మంత్రి జోహన్ వాడేఫుల్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్టు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ విచారం వ్యక్తం చేశారు. ప్రయాణికుల కుటంబాలకు సంఘీభావం ప్రకటించారు. విమాన ఘటనపై ఫ్రాన్స్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపుతున్నట్టు భారతదేశంలోని ఫ్రెంచ్ రాయబారి థియరీ మాథౌ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధిత కుటుంబాలకు,సన్నిహితులకు భారత్‌లోని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సానుభూతి తెలిపారు. ఈ విషాదకర ఘటన కలచివేసిందని పేర్కొన్నారు.

# గుంతలతో అధ్వానంగా తయారైన రోడ్లు

- కన్నెత్తి చూడని మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులు
- వర్షాకాలం తో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా







**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని గుంతలతో అధ్వానంగా తయారైన రోడ్లు . గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న కన్నెత్తి చూడని మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారులు. దీంతో వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కొన్ని వార్డులలో సిసి రోడ్డు లేక ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డుపై గుంతలమయమై నీటితో నిండి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. రోడ్డు మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిలవడంతో తెలియని వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. వనపర్తి జిల్లా నుండి కొత్తకోట మండలం వైపు వెళ్లే ప్రధాన రహదారి. ఈ రహదారి గుండా ఆత్మకూర్, మహబూబ్నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు రోజువారీ ప్రయాణాలు, రాకపోకలు సాగిస్తారు. రోడ్డు పై గుంతలు ఉండడంతో వాహనాదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. రోడ్లు, భవనాల శాఖ నిర్లక్ష్యం కారణంగా ఎక్కడికక్కడ రోడ్లు గుంతలు పడ్డాయి. దీనికి ఇటీవల కురిసిన వర్షాలకు ఆ రోడ్లపై ఉన్న గుంతల్లో నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఎక్కడ ఏ గోతు ఎంత లోతు ఉందో అంచనా వేయలేని చాలా మంది ప్రయాణికులు ప్రమాదాలకు గురై గాయాలపాలయ్యారు . దీంతో రహదారులంటేనే ప్రయాణికులు భయపడు తున్నారు. వనపర్తి లోని పలు రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఇప్పటికైనా రహదార్లు, భవనాల శాఖ స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# మోడీ ప్రభుత్వం సంకల్ప కార్యక్రమం

## -జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్




**టీ మీడియా ,జూన్ 12, మెదక్ జిల్లా ప్రతినిధి:**
మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సహకార కార్యక్రమాలు మరియు జిల్లా నిపుణుల సమావేశం ( జిల్లా ప్రొఫెషనల్ మీటింగ్ ), మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సంకల్పంతో సహకారం చేసినటువంటి పథకాల యొక్క ఎగ్జిబిషన్ కార్యక్రమం మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు యెండల లక్ష్మీనారాయణ , మరియు మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత , జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ఎల్ ఎన్ రెడ్డి , శ్రీనివాస్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్ రాగీ రాములు , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ గారు,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాశీనాథ్ , జిల్లా కన్వీనర్ రాములు నాయక్ గారు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సతీష్ , ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండా శంకర్ ,జిల్లా సీనియర్ నాయకులు వెల్మకన్న రాజేందర్ నారాయణ రెడ్డి , రంజిత్ రెడ్డి సిద్ధి రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు జిల్లా ముఖ్య నాయకులు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ప్రబారీలుఈ కార్యక్రమా%శీ% లో కన్వీనర్లు, కో కన్వీనర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### లైంగిక దాడి కేసులో..

# 10 సంవత్సరాల జైలు

**టీ మీడియా, జూన్ 12 ,మెదక్ జిల్లా ప్రతినిధి:**



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ రొయ్యల రాజు వయస్సు 35 సంవత్సరాలు అనే వ్యక్తి 27-08-2009 లో 2వ తరగతి చదువుతున్న బాలిక సాయంత్ర సమయంలో వినాయక మండపం వద్ద ప్రసాదం తీసుకొని వస్తుండగా రాజు అనే వ్యక్తి ఒక స్కూల్ ను చూపించమని బాలికకు అడగగా రాజు వెంట వెళ్లగా స్కూల్ సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలోకి తీసుకువెళ్లి అరవకుండా నోట్లో గుడ్డ కుచ్చి లైంగిక దాడికి పలు పడ్డాడు. అట్టి వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి రామాయంపేట్ సీఐ. విజయ్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్‌లో హాజరు పరుచగా ప్రస్తుత సీఐ శ్రీ వెంకట రాజా గౌడ్ సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి జి. నీలిమ ఇట్టి కేసులో నిందితుడైన రొయ్యల రాజు అనే నేరస్థుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000/-రూ జరిమానా విదించినారు.

**నిందితుని వివరాలు:**

**కేసు విచారణ అధికారులు**

శ్రీ షేక్ ఫజల్ అహ్మద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కోర్ట్ మెదక్ జిల్లాలైసనింగ్ ఆఫీసర్,బి. విటల్ ఎస్ ఐ పి,జి రవీందర్ గౌడ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, పి విజయ్ కుమార్ సీఐ రామాయంపేట్,ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,వెంకట రాజా గౌడ్ సీఐ రామాయంపేట్,సి డి ఓభూపాల్ పిసి-2671శక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన మెదక్ జిల్లా ఎస్.పి శ్రీనివాస రావు.

## ప్రైవేటు స్కూళ్లకు దీటుగా సర్కారు బడులు



**టీ మీడియా జూన్ 11 చిన్నచింతకుంట:** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో వేసవి అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్?కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు.ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన టీచర్లున్నారని, విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిందని, ఇప్పటికే అన్ని స్కూళ్లకు యూనిఫాం లు, పాఠ్యపుస్తకాలను చేరవేసిందని అన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



**టీ మీడియా, జూన్ 12, చిన్నంబావి:**పెబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించి అనంతరం మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల సమగ్రాభివృద్ధికి పునాది వేస్తుంది ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ సుధ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ ను పరిశీలించిన

**-కలెక్టర్ రాహుల్ రాజ్**



**టీ మీడియా, జూన్ 12 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శివంపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ను కలెక్టర్ సందర్శించి తరగతి గదులలో విద్యార్థినుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు జిల్లా పరిషత్ హై స్కూల్లో 17 క్లాస్ రూమ్స్ ఉన్నాయని , హై స్కూల్ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, జూనియర్ కాలేజ్ నిర్వహణకు రెండు గదులు అవసరం ఉన్న పక్షంలో పరిశీలించడం జరిగిందని. ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి,మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయులు బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు

## మౌలిక సదుపాయాల కోసం హన్మంత్ రెడ్డికి వినతిపత్రాలు



**టీ మీడియా, జూన్ 12, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీ మరియు బస్తి ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కి తెలియజేసి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి సదురు అధికారులతో మాట్లాడి విలైయింత త్వరలో పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు.

## ఇండ్ల పథకం లబ్ధిదారుల్లో సంతోషం

**- శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



**టీ మీడియా జూన్ 12 , మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు311 మంజూరి పత్రాలను హౌసింగ్ పీడీ మాణిక్యం, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్ల కాలంలో కొంటి సాకులతో కాలం ఎల్ల తీశారే తప్ప మెదక్ నియోజకవర్గం అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ఇందిరమ్మ ఇల్లు అత్యంత నిరుపేదలకు మంజూరు చేస్తున్నామని సొంతింటి కల నెరవేర్చుకోవాలని తెలిపారు.మెదక్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు పోతుందని తెలిపారు. విద్యా, వైద్యం ప్రధాన అంశాలుగా చేసుకుని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, అందిస్తున్నామన్నారు .రామాయంపేటలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.

### నగర పాలక ఆధ్వర్యంలో....

## కోతుల బెడదకు చెక్



**టీ మీడియా,జూన్ 12,గోదావరిఖని :**
రామగుండం నగరంలో త్వరలో కోతుల బెడద తీరిపోనుంది.కోతుల సమస్యకు సంబందించి ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో,వాటిని బందించి సుదూరంగా ఉన్న అడవులలో వదిలియడానికి జిల్లా కలెక్టర్,రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష ఆమోదంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ ఆదేశాల మేరకు, రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు.టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ బుధ,గురువారాల్లో రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాలలో ఉన్న కోతులను పట్టి పంజరాలలో బంధించారు. పట్టిన కోతులను వాహనాలలో తరలించి దూరంగా ఉన్న అడవులలో వదిలి వేయనున్నారు.నగరంలో అన్ని చోట్ల కోతులను పట్టిస్తున్నామని రామగుండం నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ తెలిపారు.ఎక్కడైనా కోతుల బెడద ఉంటే నగర పాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 960 3666444 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

## పాఠశాలలో పుస్తకాలు పంపిణి




**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యపార్ల లో గురువారం విద్యార్థులకు ప్రభుత్వ అధేశానుసారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, డ్రెస్సులు పంపిణి చేయడం జరిగింది.మొదటి రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్‌లు, దుస్తులు పంపిణి చేయడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తపరిచారు .ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు రావాలని,విలేజ్ లో ఉన్న ప్రతి విద్యార్థి మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, ప్రభుత్వం అందించే ఉచిత విద్య ద్వారా చదువుకొని ఉన్నత చదువులు చదవాలని జీవితంలో ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహినోద్దీన్ , వెంకటేశ్వర్లు, బాలమ్మ ,ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ ,రమేష్ ఆంజనేయులు, శివాని ,అనుష, పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**ఎఅంగన్వాడీ టీచర్స్ జి పద్మ**



**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డు దండుగేరి అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట, అంగన్వాడి స్కూల్ లో ఎగ్ బిర్యానీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ కాలనీలో ఉండే రెండున్నరేళ్ల నుంచి ఐదేళ్ల వయస్సు పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆటాపాటలతో చదువుతూ ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. అంగన్‌వాడి కేంద్రంలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. అంగన్ వాడి కేంద్రంలో మూడు ఏళ్లు దాటిన పిల్లలందరికి అక్షరాలు, అంకెలు, ఆటాపాటలతో కూడిన విద్యను అందిస్తాం మన్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ జి పద్మ, జే సులోచన,ఆయమ్మ సుజాత, పిల్లల తల్లితండ్రులు పాల్గొనడం జరిగింది.

## వీ- హబ్ భవనం, మహిళా శక్తి భవనం పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**టీ మీడియా,జూన్ 12, పెద్దపల్లి :**మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు జూన్ చివరి నాటికి వీ-హబ్ భవనం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగంపల్లి లోని వీ-హబ్,రాఘవ పూర్ గ్రామంలోని మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ... మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వీ-హబ్ భవనం పనులు జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామీణ మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని,ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం నవంబర్ నాటికి మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ శక్తి భవనం ప్రారంభించుకోవాలని,ఆ దిశగా ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు మాత్రమే జీవితాలు మార్చే శక్తి ఉంది

**-జీడిమెట్ల సిఐ గడ్డ మల్లేష్**



**టీ మీడియా, జూన్ 12, మేడ్చల్:**పాఠశాలలో వేసవి సెలవులు ముగిసిన తర్వాత గురువారం రోజు ప్రారంభమైన సందర్భంగా కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ఈ సంవత్సరం మొదటిసారిగా వస్తున్న విద్యార్థులకు జీడిమెట్ల పోలీస్ తరఫున పెన్నులు పెన్సిల్స్ ఇచ్చి స్వాగతం పలికారు అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యకు మాత్రమే జీవితాలు మార్చే శక్తి ఉందని ఆ విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, 525 విద్యార్థులు, పోలీస్ సిబ్బంది లు పాల్గొన్నారు



## గృహప్రవేశం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**టీ మీడియా ,జూన్ 12 ,ఆత్మకూర్ :**మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు పశు సంవర్ధక శాఖ, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి కేటాయించిన మినిస్టర్ క్వార్టర్స్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న వాకిటి శ్రీహరి దంపతులు బంధువులు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, బాలకృష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, మక్తల్ యూత్ అధ్యక్షులు వేణు గౌడ్, అమరచింత అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఆత్మకూర్ మండల అధ్యక్షులు పరమేష్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసుల సీనియర్ నాయకులు ఎండి రహమతుల్లా, తులసిరాజు యాదవ్అక్షర నాగేష్ గడ్డం శీను సాక్షి రఫిక్,వీరేశ్ గౌడ్ , శ్రీరామ్, నరేష్, గడ్డం శ్రీకాంత్, వంశి తదితరులు పాల్గొనడం జరిగింది.



## భూ భారతితో రైతుల సమస్యలు పరిస్కారం

- 13693దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా ,జూన్ 12 ,మెదక్ జిల్లా ప్రతినిధి:** గురువారంమనోరాబాద్ మండలం రంగాయిపల్లి తూప్రాన్ మండలం రా వెల్లి లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పహానిలతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు.భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు.కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, మనోరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తూప్రాన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా


**-బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**టీ మీడియా, జూన్ 12, మేడ్చల్:**కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా అందరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

# విమాన ప్రమాదం దృశ్యాలు


(టి మీడియా, జూన్ 12, ఢిల్లీ బ్యూరో)














## ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు

### దుర్వాసనతో తల్లడిల్లుతున్న స్థానిక ప్రజలు



**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మురికి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దిగువకు నీరు పారడం లేదు. ఏటా వేసవిలో పూడిక తీసి వర్షాకాలంలో మురుగు నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాల్సిన మున్సిపల్ అధికారులు నిమ్మకనీరు ఎత్తినట్టుగా ప్రవర్తిస్తున్నారు. కాలనీలో సమస్యలు ఉన్న పరిష్కరించడం లేదంటు ప్రజలు వాపోతున్నారు. వనపర్తి జిల్లాలోని చాలా కాలనీలో ఈ పరిస్థితులు లేకపోవడంతో వరద నీరు రోడ్లపై ప్రవహించి లోతట్టు ప్రాంతాలను జలమయంగా మారుస్తున్నాయి. వర్షకాలం వరదల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. కొద్దిపాటి వర్షం పడిన వనపర్తి మున్సిపాలిటీ లో కాలువల శుభ్రత కొన్ని రోడ్డు పక్కనే మున్సిపల్ అధికారులు శుభ్రత చేస్తున్నారే తప్ప, కాలనీ లోపల చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.వనపర్తి పురపాలకలో 32 వార్డులు ఉన్నాయి. వరద కాల్వలు నిర్మించిన వానాకాలం వచ్చిందంటే ప్రజలకు వణుకు తప్పడం లేదు. కాలువలలో పూడికతీత పనులు ప్రారంభించగా పూర్తి స్థాయిలో వ్యర్థాలు తొలగించలేదు. దీంతో మురుగు దిగువకు పారకుండా కాల్వల్లోనే పేరుకుపోతోంది. పట్టణంలో జంగిడిపురం, బసవన్న గడ్డ, కేటీఆర్ కాలనీలో కొన్నేళ్లుగా వ్యర్థాలు తొలగించడం లేదు. పాత బస్టాండ్ నుండి నాగవరం వరకు మురికి కాలువలు నిర్మించలేదు. దీంతో కాల్వకు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. మురికి కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంలో ప్లాస్టిక్, ఇతరత్రా వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగునీరు వెళ్లకుండా వేర్లు అడ్డుగా మారాయి. రోడ్డు వరకు చెత్త చెదారం పేరుకుపోయాయి. ఈ మురికి కాలువలు ఎప్పుడు పూడిక తీసిన రోజులు లేవని పట్టణ వాసులు కోరుతున్నారు. మురికి కాలువ నిర్మిస్తే వ్యర్థాలు తీసివేయడానికి ఆస్కారం ఉంటుంది. కాలువల్లో పూడిక తీయకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయింది. కేటీఆర్ కాలనీలో వ్యర్థాలు వేయడంతో దుర్వాసన రావడం జరుగుతుందని పట్టణవాసులు ఆరోపించారు. పట్టణంలోని హెూటల్లు, పలు ఫంక్షన్ హాల్లో శుభకార్యాలు అయిన వెంటనే పక్కకు అన్నం వేయడంతో దుర్వాసన రావడం జరుగుతుందని పలువురు అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని వారు ఆరోపించారు.

**ఇలా చేస్తే ఇబ్బందులు ఉండవు**

వనపర్తి పట్టణంలో చుట్టూ నిర్మించిన కందకాలు అక్రమాలకు గురికాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి. గతంలో వరద నీరు సాఫీగా వెళ్లిపోయేలా ఇలా చోట్ల ఉన్న పథకాలను మట్టితో నింపడంతో కుంచించు కుపోవడంతో ఈసారి వాన నీరంతా రోడ్లపైకి వచ్చి చెరువులను తలపించే అవకాశం ఉంది. పట్టణంలో నలాలపై అక్రమ నిర్మాణాలు పెరగడంతో నీటి ప్రవాహానికి అటంకాలు ఏర్పడి సమీపంలోని ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉంది. ఇంటి నిర్మాణాల అనుమతులు ఒక తీరు ఉంటే. నిర్మాణాలు మరో విధంగా ఉంటున్నాయి. నిర్మాణం సమయంలో చుట్టూ కాలు స్థలం సెట్ బ్యాక్ వదిలి నిర్మించాలన్న నిబంధన ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. నలాల పక్కన ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకున్న కొంతమంది నలాలను మట్టితో పూడ్చేయడంతో భారీ వర్షాలకు సమీపంలో ఉన్న ఇండ్లలోకి వర్షం నీరు వచ్చే ప్రమాదం ఉంది. నలాలల్లో ఉన్న మట్టిని తొలగించాల్సిన అవసరం ఉంది. పాత బస్టాండ్ నుంచి నాగవరం వరకు వరకు ప్రధాన రహదారికి ఇరువైపుల మురికి కాలువలు పేరుకుపోయి ఉన్నాయి. వరద నీరు వెళ్లడానికి ఈ డ్రైనేజీలు శుభ్రం చేసే కొంత వరకు అయినా ఇక్కట్లు ఉండవు.



## మన్నె రాజు జన్మదిన వేడుకలు

**టీ మీడియా, జూన్12,మేడ్చల్:** జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజును శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మన్నె రాజుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకట స్వామి, యూసుఫ్, ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, చారి, మహిళా నాయకురాలు దేవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### 11 ఏండ్ల పాలన సందర్భంగా పట్టణ కార్యశాల

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** బిజెపి పట్టణ మొదటి కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షులు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏండ్ల పాలన సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ కార్యశాల జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ హాజరయ్యారు. ఆయన మోదీ 11 ఏండ్ల పాలన విజయాలను వివరించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014 నుంచి 2025 వరకు దేశానికి ప్రధానిగా సేవలు అందిస్తున్నారనీ ఈ కాలంలో పేదల అభివృద్ధికి దేశాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుంది.ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రతి వ్యక్తికి 5 కేజీల ఉచిత బియ్యాన్ని కరోనా వచ్చినప్పటినుండి ఫ్రీగా అందిస్తున్నటువంటి ఘనత



నరేంద్ర మోడీకి దక్కుతుంది వనపర్తి పట్టణంలో బిజెపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.మాజీ జిల్లా అధ్యక్షులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ రద్దు ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి అయోధ్య రామ మందిరాన్ని ఇరువర్గాలను సంతోషపరిచి అతి సున్నితమైనటువంటి సమస్యను ఒక రక్తం బొట్టు కూడా చిందించకుండా రామ మందిరాన్ని కట్టడం జరిగింది అని తెలియజేశారు.మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపీనాథ్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ భూతాక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి పక్కల ఉన్న పార్కులో టౌన్ ఇంచార్జ్ బి శ్రీశైలం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది.పట్టణ ప్రధాన కార్యదర్శి నలవతుల అరవింద్ . పట్టణ ఉపాధ్యక్షులు జి ఉపేందర్ యాదవ్క కార్యక్రమంలోఏ సీతారాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపీనాథ్ యాదవ్, బండారు కుమారస్వామి, కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, సుమిత్రమ్మ, బొడ్డుపల్లి వెంకటేష్,వెంకటేష్ నాయుడు, పికిలి రాములు, గజరాజుల తిరుమలేష్,బత్తిని మధు,విజయ భాస్కర్, ఎండి ఖలీల్, కాటమణి కృష్ణ గౌడ్, కల్పన, కొమ్ము శ్రీనివాసులు, కవిత, సుగురు లక్ష్మి, రి కూన శ్రీకాంత్, అశ్విని గోవింద్, సూర్యవంశం శీను, కార్యవర్గ సభ్యులు ఉందే కోటి వెంకటేష్,లింగేశ్వర్,కల శివ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,ఎల్ బాలరాజ్,చందు,వసంత్ కుమార్ రెడ్డి, రాయన్న సాగర్, విజయ సాగర్, ఎన్ రవికుమార్,యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు, ఆగపోగు చాణిక్య, మహేష్ గౌడ్,పోతనపల్లి రవి సాగర్ వసీం, శివశంకర్ భూత్ అధ్యక్షులు కార్యవర్గం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇంటి నిర్మాణానికి పట్టాలు పంపిణీ

- గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యం
- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలం, పెబ్బేరు మున్సిపాలిటీలలోని దాదాపు 1600 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఅర్ఎస్ పాలనలో సంవత్సరానికి 5 ఇండ్లు కట్టుకుంటూ పోయిన ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గూడు ఏర్పడి ఉండేదని, గూడు లేని నిరుపేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించారని ఆయన విమర్శించారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాల పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు 173 కోట్ల రూపాయల విలువ గల 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చమని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేపడతామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని, అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వ పథకాలలో ఎవరైనా పైరవీ కారులు , అధికారులు, ప్రజా ప్రతినిధులు, పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు సూచించారు.రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి నాకు సహకరించాలన్నారు.ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఆయన అన్నారు.ఔ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ రాహుల్‌రాజ్




**టీ మీడియా,జూన్ 12, మెదక్ జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం మనోహరాబాద్ మండలంజిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత,పాఠశాలలో పాఠశాలల పున ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రార్ధన ఇచ్చి కోట్లాది రూపాలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థులు బాగా చదివి ఉన్నంత స్థానాలకు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివి మంచి స్థానంలో ఉన్నప్పుడే తల్లిదండ్రులుకు ఉపాధ్యాయులుకు బంధువులుకు స్నేహితులకు ప్రాంత ప్రజలు సంతోష పడతారని మాట్లాడారు ప్రభుత్వం ప్రతి విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫామ్ ఉపాధ్యాయుల జీతాలు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలాచూడాలని తల్లిదండ్రులను కోరారు. సెలవు రోజుల్లోనే శుభకార్యాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులుచుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలన్నారు.. అనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కలిసి భోజనం చశారు.ఈ సందర్భంగాకలెక్టర్ విద్యార్థులకు యూనిఫామ్స్, టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ కలెక్టర్ అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

**టీ మీడియా,జూన్ 13,పెద్దపల్లి:** మంత్రుల పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంత్రుల పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనం,సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,రూరల్ పోలీస్ స్టేషన్,వ్యవసాయ మార్కెట్ యార్డులోని మహిళా పోలీస్ స్టేషన్,జెండా చౌరస్తా వద్ద నిర్మించనున్న మార్కెట్,చందంపల్లి, రాంపల్లి లో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష, మాట్లాడుతూ...జూన్ 13న పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రివర్యులు డి.శ్రీధర్ బాబు,సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి




లక్ష్మణ్ కుమార్ పర్యటించనున్నారని, ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన నాలుగు పోలీస్ స్టేషన్లను మంత్రులు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని,అనంతరం చందంపల్లి లో 196,రాంపల్లి లో 288 నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని,అక్కడే బహిరంగ సభలో కూడా పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు మంత్రులు వచ్చేందుకు ప్రత్యేక రూట్ ఏర్పాటు చేయాలని,అక్కడ సభ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.చందంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వద్ద వీఐపీలకు ప్రత్యేకంగా సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలని, ప్రజలకు అవసరమైన మేర త్రాగునీరు అందుబాటులో పెట్టాలని,భోజన ఏర్పాట్ల వద్ద ఎక్కువగా జనం ఒకే చోట రాకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య,ఏసిపి కృష్ణ,ఎలిగేడు తహసిల్దార్ యాకన్న,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,పిడీ హౌసింగ్ రాజేశ్వర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.